నేటి దినపత్రిక
సూర్య
శనివారం
28 అక్టోబర్
2023
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# ఆ రెండు అస్త్రాలతోనే విపక్షాలపై

# వైసీపీ గురి..!!

వచ్చే ఏడాది ప్రధమార్ధంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల సమరాన్ని దృష్టిలో ఉంచుకొని అధికార వైకాపా వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. వైకాపా నియమించుకున్న ఎన్నికల వ్యూహకర్తలు సూచిస్తున్న ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యూహాలను సిద్ధం చేసి ఎమ్మెల్యేలు, పార్టీలో ఉన్న కీలక నేతలకు అందజేస్తున్నారు. ఈసారి సంక్షేమం, సామాజిక న్యాయం పేరుతో బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ నాలుగున్నర ఏళ్లుగా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే దిశగా గత రెండు రోజుల నుంచి బస్సు యాత్ర సాగుతోంది... జిల్లాలో తొలిరోజు తెనాలి నియోజకవర్గంలో అట్టహాసంగా బస్సు యాత్రను కొనసాగించారు. దీనికి తోడు ఎన్నికలు జరిగే వరకు వైసిపి నేతలు ప్రజలతోనే మమేకమై ఉండాలని సీఎం జగన్ ఆదేశాలు జారీ చేశారు. సామాజిక న్యాయాన్ని పాటిస్తున్నామని ప్రజల్లో ఎలుగెత్తి చాటాలని సీఎం జగన్ స్పష్టంగా ఆదేశాలు ఇచ్చారు..

- గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య. బ్యూరో




- సంక్షేమానికి పెద్ద పీట వేసాం
- పెన్షన్ నగదు పెంచాం
- గత ఎన్నికల హామీ మేరకు నవరత్నాలను అమలు చేశాం.
- సామాజిక న్యాయాన్ని ఎలుగెత్తి చాటాలని ఆదేశం

గుంటూరు జిల్లాలో గెలుపే లక్ష్యంగా వైసీపీ వ్యూహాలు అమలు చేస్తోంది. ఇక ఎన్నికల వరకు పార్టీ శ్రేణులంతా ప్రజల్లోనే ఉండేలా సీఎం జగన్ కార్యాచరణ సిద్ధం చేసారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా రెండు ప్రధాన అస్త్రాలను సిద్ధం చేసుకుని ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. నాలుగున్నారేళ్ల కాలంగా చేస్తున్న సంక్షేమం - సామాజిక న్యాయం ప్రజలకు వివరించేందుకు బస్సు యాత్ర ప్రారంభించారు. వై ఏపీ నీడ్స్ జగన్ పేరు తో వచ్చే ఎన్నికల్లో వైసీపీ

మిగతా 3వ పేజీలో



## కాంట్రాక్టర్ల సమస్యలపై

# దృష్టి సారించాం

- గుంటూరులో పనులను గడువులోగా పూర్తి చేయాలి
- కమిషనర్ కీర్తి చేకూరి
- నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో అభివృద్ధి పనులు చేపట్టే కాంట్రాక్టర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించామని, కాంట్రాక్టర్లు అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా, నాణ్యతా ప్రమణాలు పాటిస్తూ పూర్తి చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి తెలిపారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్ లో నగరపాలక సంస్థ కాంట్రాక్టర్లతో కమిషనర్ స్పెషల్ గ్రీవెన్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అభివృద్ధి పనులు నిర్వహించే కాంట్రాక్టర్ల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా గ్రీవెన్స్ ఏర్పాటు చేశామన్నారు. గ్రీవెన్స్ లో కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్నసమస్యలను తమ దృష్టికి తెచ్చారని, వాటిని నిర్దేశిత గడువులో పరిష్కారం చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. కాంట్రాక్టర్లు వర్క్ అగ్రిమెంట్ పొందిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసినప్పుడే నగర అభివృద్ధి జరుగుతుందని, కాంట్రాక్టర్లు తాము పూర్తి చేసిన

మిగతా 3వ పేజీలో

## జగనన్నకు చెబుదాం అర్జీలను త్వరితగతిన

# పరిష్కరించాలి



- జేసీ రాజకుమారి ఆదేశం
- చేబ్రోలులో జగనన్నకు చెబుదాంలో 45 అర్జీలు స్వీకరణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

జిల్లాలో మండల స్థాయిలో జరుగుతున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను వెంటనే పరిష్కరించేలా జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి ఆదేశించారు. శుక్రవారం చేబ్రోలులోని గ్రామ సచివాలయంలో జరిగిన మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి , తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ , అన్ని శాఖల జిల్లా , డివిజన్, మండల స్థాయి అధికారులతో కలసి ప్రజల నుండి అర్జీలు

మిగతా 3వ పేజీలో



## గుంటూరు జిల్లాలో

# 17,37,447 మంది ఓటర్లు

### ముసాయిదా విడుదల

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024 కు సంబంధించి రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను శుక్రవారం సాయంత్రం గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అందించారు. శుక్రవారం

మిగతా 3వ పేజీలో

# ఏపీలో 'నాట్ బిఫోర్ మీ' పాలన

## అమరావతి బహుజన ఐకాస బాలకోటయ్య

తుళ్లూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లో నాట్ బిఫోర్ మీ( నా ముందు కాదు) పాలన మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతుందని, ఎంతటి వారైనా నాట్ బిఫోర్ మీ అని అనాల్సిందేనని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య పేర్కొన్నారు . శుక్రవారం ఆయన మీడి యాకు ఒక ప్రకటన విడుదల చేశారు. రాజ్యాంగబద్ధమైన సంస్థలన్నీ నాట్ బిఫోర్ మీ అనే ప్లే కార్డులు మెడలో తగిలించుకున్నట్టుగా కనబడుతున్నాయని చెప్పారు. ధర్నా, నిరసన చేయాలి అని అడిగితే, పోలీసులు నాట్ బిఫోర్ మీ అంటారని, హత్యలు, అత్యాచారాలపై విచారణ జరపండి అంటే విచారణ సంస్థలు నాట్ బిఫోర్ మీ అంటున్నాయని, రాజధాని, పోలవరం, ఉద్యోగాలు వంటివి అడిగితే, మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా నాట్ బిఫోర్ మీ అంటూ ముఖ్యమంత్రి వైపు చూపుతున్నారని చెప్పారు. ఆఖరికి 73 ఏళ్ళ చంద్రబాబు అనారోగ్యంతో బాధపడుతున్నారని, వైద్యం యుద్ధ ప్రాతిపదికన అవసరం అని ముందస్తు బెయిల్ అడిగినా కోర్టులు నాట్ బిఫోర్ మీ అంటున్నట్లు తెలిపారు. బహుశా ఏ అదృశ్య శక్తో రాజ్యాంగ సంస్థల వెనుక నిలబడి ఆదేశా లు ఇస్తున్నట్టుగా లేదా కత్తితో బెదిరిస్తున్నట్టుగా ప్రజల్లో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని చెప్పారు. నాలుగేళ్లలో వ్యవస్థల్ని ఇంతగా చెప్పు చేతుల్లో పెట్టుకొన్న ఘనత జగన్మోహన్ రెడ్డి ఒక్కరికే దక్కుతుందన్నారు. ఏపీకి రాజ ధాని లేకపోయినా, పోలవరం కట్టక పోయినా, ప్రత్యేక హోదా తీసుకు రాలేక పోయినా, పరిశ్రమలు పెట్టక పోయినా, కూలీలు ఊళ్ళు వదిలి వలస పోతు న్నా చలనం లేని ముఖ్యమంత్రి ఐఏఎస్, ఐపీఎస్, కోర్టు లపై మాత్రం పూర్తిగా పట్టు సాధించారని చెప్పారు.' నేను నమ్మను' అన్న పోలీసులను నమ్మిన బంట్లుగా మార్చు కున్నారని చెప్పారు. నాలుగేళ్ళలో పాలనా పాదాలను వడి వడిగా వెనక్కి నడిపించి, అందరినీ నిమిత్త మాత్రులుగా మార్చటం లోనూ, అందరి నోట నాట్ బిఫోర్ మీ అనిపించటంలో ముఖ్యమంత్రి కి గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఇవ్వొచ్చు అని బాలకోటయ్య అభిప్రాయపడ్డారు.

## నంబూరులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



పెదకాకాని మేజర్ న్యూస్ : మండల పరిధిలోని నంబూరు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం రెండవ సచివాలయం పరిధిలో జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజలు శిబిరంలో పలు వైద్య పరీక్షలు నిర్వహించుకుని ఉచితంగా మందులు తీసుకున్నారు కార్యక్రమానికి గుంటూరు జిల్లా వకఫ్ బోర్డ్ మెంబర్ సయ్యద్ సుభాని హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంబూరు జ్యోతి మండల ఇన్చార్జిఒపిఆర్డి రామకృష్ణ పంచాయతీ కార్యదర్శి రేపు మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

## తాడికొండ స్వరాజ్య నగర్ మసీదు లో చంద్రబాబు ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు



తాడికొండ మేజర్ న్యూస్: నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ గ్రామంలో ముస్లిం సోదరులకు మంచి రోజైన శుక్రవారం తాడికొండ గ్రామంలో స్వరాజ్య నగర్ వద్ద గల మసీదు నందు చంద్రబాబు ఆరోగ్యం చల్లగా ఉండాలని ఏ విధమైన ఇబ్బందులు కలుగుకుండా జైలు నుండి బయటకు రావాలని కోరు కుంటూ ముస్లిం సోదరులు, పార్టీ నాయకులు దువా చేయటం జరిగినది ఈ సందర్భంగా రాష్ట్ర వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ బండ్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాలలో కక్ష సాధింపు ధోరణి సరైనది కాదని అలా చేసిన వారు రాజకీయాలలో ఎక్కువ కాలం నిలబడలేరని పేర్కొన్నారు. ప్రజాస్వా మ్యంలో అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని అధికార మార్పిడి జరిగినప్పుడు తన పతనాన్ని తానే కొని తెచ్చుకుంటారని చెప్పినారు జగన్ రెడ్డి కక్ష సాధిం పులు ప్రజలు గమనించి తగిన బుద్ధి చెప్పాలని కోరినాడు ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు ,పార్టీ కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు

# సిరిపురం గ్రామంలో ప్రభుత్వ నూతన భవనాలు ప్రారంభం



తాడికొండ మేజర్ న్యూస్: అతిథులుగా జడ్పీ చైర్మన్ క్రిస్టినా ఎమ్మెల్యే శంకర్రావు ఇన్చార్జి కత్తెర సురేష్ కుమార్ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి మేడికొండూరు మండలం సిరిపురం గ్రామంలో శుక్రవారం నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ఆర్ బి కే గోడౌన్లు విలేజ్ సెక్రటేరియట్ భవనాలను ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్ కత్తెరహెని క్రిస్టినా పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు తాడికొండ నియోజకవర్గం ఇంచార్జ్ కత్తెర సురేష్ కుమార్ నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి ప్రారం భించారు కోటి రూపాయలు పైగా ఖర్చుతో వీటిని నిర్మించామని తెలిపారు ఈ సంద ర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు మాట్లాడుతూ దేశంలోనే ఎవరూ చేయని విధంగా సంక్షే మం అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్మోహ న్ రెడ్డి చేస్తున్నారని తెలిపారు ఈ రాష్ట్రాన్ని పరిపాలిం చిన ఎంతో మంది ముఖ్యమంత్రులు చేయలేని పనులను నేటి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి చేస్తున్నారని వెల్లడిం చారు తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జి కత్తెర సురేష్ కుమార్ మాట్లాడుతూ సిరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ భవనాలు వలన ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు సిరిపురం గ్రామానికి 23 కోట్ల రూపాయ లు ఇప్పటివరకు ఖర్చు చేసినట్టు తెలిపారు గతంలో 14 ఏళ్లు పరిపాలించిన చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు నాలుగున్నర ఏళ్ల జగన్ పాలనలో అనేక సంక్షేమం పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు తెలుగు దేశం పాలనకు వైఎస్ఆర్సిపి పాలనకు తేడా గమని ంచాలని ప్రజలకు సూచించారు కేవలం సంక్షేమం కోసం రెండు లక్షల 34 వేల కోట్లు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఖర్చు చేశారని వెల్లడించారు నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ దేశంలోనే ఇటువంటి ముఖ్యమంత్రి లేదు అని చెప్పారు జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి దేశం రాష్ట్రం వైపు చూస్తుం దన్నారు ఎవరూ చేయని సంక్షేమ అందిస్తూ ప్రజల హృదయాల్లో నిలిచి ఉన్నారని చెప్పారు ఇటువంటి ముఖ్యమంత్రి తిరిగి గెలిపించుకోవాల్సి న బాధ్యత మన అందరిపై ఉందని గుర్తు చేశారు రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీ అభ్యర్థులందరినీ గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు వైసీపీ గెలిస్తే రాష్ట్రంలో తిరిగి సంక్షేమం అభివృద్ధి సాధ్య మవుతుంది అన్నారు కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు

# పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి : ఎస్సై షేక్ హసీం

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సెయింట్ ఆన్స్ స్కూల్ విద్యార్థులకు పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ లోని ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ షేక్ హసీం మాట్లాడుతూ మనల్ని సురక్షితంగా ఉంచడానికి ఎల్లప్పుడూ తమ కర్తవ్యానికి ప్రథమ,చివరి సౌలభ్యం ఉంచే ధైర్య హృదయుల



అత్యున్నత త్యాగాలను స్మరించుకోవడానికి, అవగాహన తీసుకురావడానికి దోహదపడుతున్నారు. అందులో భాగంగా అనంతరం పోలీస్ స్టేషన్లో లాకప్, ఎప్పుడు వచ్చారు, ఎప్పుడు ట్రాన్స్ఫర్ అయ్యే ఎస్సైలు,సీఐ బదిలీ బోర్డులను, ఎఫ్ఐఆర్, రికార్డులు, రివాల్వర్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పొన్నూరు పట్టణ ఎస్సైలు షేక్ హసీం, రాంబ్రహ్మం మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మహారాజు సీఎం జగన్ మోహన్ రెడ్డి : కత్తెర సురేష్ కుమార్



తాడికొండ మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజల పట్ల ప్రేమను చూపుతున్న మనసున్న మహారాజు ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కులమత వర్గం పార్టీ బేధం లేకుండా అందరికీ న్యాయం చేస్తున్నారని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త కత్తెర సురేష్ కుమార్ చెప్పారు ఫిరంగిపురం మండలం బేతపూడి గ్రామంలో శుక్రవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధిని అందించడమే కాకుండా అన్ని వర్గాలను సమాన స్థాయిలో చూస్తూ పేదల పట్ల కరుణ చూపుతున్న గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికి మేలు చేకూర్చాలని విద్య వైద్యం వ్యవసాయ విషయంలో అందరికీ సహాయం చేస్తున్నారని తెలిపారు గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు లక్షల కోట్లు మింగి చివరకు జైలు పాలు అయ్యాడని తెలిపారు తాను చేసిన తప్పులకు తానే బలి అయ్యాడని విమర్శించారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదలకు న్యాయం జరుగుతుందన్నారు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు విశేష సేవలను అందిస్తున్నారని వెల్లడిం చారు 104 108 వాహనాల ద్వారా ప్రజలకు సేవ చేస్తున్నట్టు వెల్లడించారు ఏ ఒక్కరికి చిన్న కష్టం వచ్చినా ముందుండి ఆయన సిబ్బంది ద్వారా సేవలు అందిస్తున్నట్టు వెల్లడించారు ఇటువంటి ముఖ్యమంత్రిని తిరిగి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి బుజస్కందాలపై ఉందని గుర్తు చేశారు రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీని గెలిపించుకుని జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని పిలు పునిచ్చారు ఈ సందర్భంగా మెడికల్ క్యాంపులను సందర్శించారు ఐసిడిఎస్ వారు తయారు చేసిన పదార్థాలను పరిశీలించారు రోగులకు మందులు కిట్లను కళ్ళజోళ్లను అందజేశారు కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష అంతా బూటకం

**రాష్ట్రాన్ని అనారోగ్యాంధ్రప్రదేశ్ గా మార్చిన జగన్**

**రాష్ట్రంలో జ్వరాలు లేని ఇల్లు లేదు**

**అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ**

**యుద్ధప్రాతిపదికన సమస్యల్ని పరిష్కరించకపోతే కార్పొరేషన్ ను ముట్టడిస్తాం**

**గుంటూరు నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్**



గుంటూరు, మేజర్ న్యూస్: తన అసమర్ధ , అవినీతి పాలనతో ఇప్పటివరకు రాష్ట్రాన్ని అవినీతాంధ్ర ప్రదేశ్ గా , గంజాయాంధ్ర ప్రదేశ్ గా , దౌర్జన్యా%శీ%ధ్ర ప్రదేశ్ గా మార్చిన ముఖ్యమంత్రి జగన్ ఇప్పుడు రాష్ట్రాన్ని అనారోగ్యాఆంధ్రప్రదేశ్ గా కూడా మార్చేసాడని గుంటూరు నగరం జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ విమర్శించారు. శుక్రవారం స్థానిక 22 వ డివిజన్ పరిధిలో శ్రీనివాసరావుతోట 12 వ లైన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఇల్లలోకి మురుగు చేరి ప్రతీరోజూ తాము ఎంత నరకం అనుభవిస్తున్నామో అంటూ సురేష్ ఎదుట కన్నీళ్లపర్యంతమయ్యారు. మామూలు రోజుల్లోనే ఇలా ఉంటే ఒక్క ఐదు నిముషాలు వర్షం పడితే ఇక గడపదాటి బయటికి రాలేని పరిస్థితి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తమ దుస్థితిపై స్థానిక ఎమ్మెల్యేకు , కార్పొరేటర్ కు , అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోలేదంటూ

## ఆ రెండు అస్త్రాలతోనే విపక్షాలపై వైసీపీ గురి..!!

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల్లోకి వెళ్తోంది.బస్సు యాత్ర వ్యూహాత్మకంగా, ప్రణాళికా బద్దంగా గత రెండు రోజుల నుంచి కొనసాగిస్తోంది : దీంతో వైసీపీ బస్సు యాత్ర రెండో రోజుకు చేరింది. తొలి రోజు జిల్లాలోని తెనాలి, నియోజకవర్గంలో బస్సు యాత్ర నిర్వహించారు. నేడు రెండో రోజు రాష్ట్రంలోని గజపతినగరం, నరసాపురం, తిరుపతిలో యాత్ర జరగనుంది. తిరుపతిలో యాత్రతో పాటుగా సాయంత్రం జరిగే బహిరంగ సభలో ఎంపీ విజయసాయిరెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి, బియ్యపు మధు సూదన్ రెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాల నాయకులు పాల్గొన్నారు. సంక్షేమ ఓట్ బ్యాంక్ : పార్టీ చేపట్టిన సామాజిక సాధికార యాత్రపై పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. ఈ నాలుగేళ్లలో జరిగిన సామాజిక న్యాయాన్ని బస్సు యాత్రలో ఎలుగెత్తి చాటాలని, తద్వారా రాబోయే రోజుల్లో పెత్తందారులతో జరిగే యుద్ధంలో పేదవాడి విజయానికి బాటలు వేయాలని ఆకాంక్షించారు. మన ప్రభుత్వంలో నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలకు కల్పించిన ప్రాధాన్యత ఈ రాష్ట్ర చరిత్రలోనే కాదు, దేశచరిత్రలోకూడా మునుపెన్నడూ చూడనిది. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రగతిని ఒక హక్కుగా మన ప్రభుత్వం వారికి అందించింది. గత 53 నెలల కాలంలో రూ. 2.38 లక్షల కోట్ల డీబీటీలో 75శాతం ఈ వర్గాలకు చేరడమే దీనికి నిదర్శనం అని సీఎం జగన్ తన ట్వీట్‌లో ప్రస్తావించారు.సామాజిక సమీకరణాలు : నాలుగున్నారేళ్ల కాలంలో 2.45 లక్షల కోట్ల మేర సంక్షేమ పథకాలు అందించామని ప్రభుత్వ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఇక..జనవరి నుంచి 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకూ పెన్షన్ ను రూ 3000కి పెంచనున్నారు. అదే విధంగా జనవరి నుంచి మార్చి నెలాఖరులోగా ప్రధాన పథకాల లబ్దిదారులకు భారీ మొత్తంగా చివరి విడత నిధులు విడుదల చేయనున్నారు. అదే సమయంలో సామాజిక సమీకరణాలను ప్రభావితం చేసే విధంగా సామాజిక న్యాయం అమలు దిశగా అభ్యర్దుల ఎంపిక పైన కసరత్తు జరుగుతోంది. ఈ రెండు అస్త్రాల ద్వారా ప్రతిపక్షాలకు అవకాశం లేకుండా చేయాలనేది సీఎం జగన్ వ్యూహం. మరి..ప్రతిపక్షాలు ఈ సంక్షేమ ఓట్ల యుద్దంలో ఎలాంటి పోటీ ఇస్తాయి..ప్రజల తీర్పు ఎలా ఉంటుందనేది ఆసక్తి కరంగా మారుతోంది.

## గుంటూరు జిల్లాలో 17,37,447 మంది ఓటర్లు

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం కలక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జరిగిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణపై జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కే.చంద్రశేఖర రావు, ఆమ్ ఆద్మీ పార్టీ తరపున డాక్టర్ తాతా సేవా కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి, బహుజన సమాజ్ పార్టీ తరపున చిరుతనగండ్ల వాసు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జ్, భారతీయ జనతా పార్టీ తరపున రాచుమల్లు భాస్కరరావు, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున బిళ్ళా సునీల్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి %డ% జిల్లా ఆఫీస్ ఇన్ చార్జ్, కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) పార్టీ తరపున వై. కృష్ణకాంత్, తెలుగుదేశం పార్టీ తరపున కంచర్ల శివరామయ్య, కార్యాలయ కార్యదర్శి వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున ఎ.జోసెఫ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం జిల్లాలో 17,37,447 మంది ఓటర్లు వున్నారన్నారు. అలాగే నియోజకవర్గాల వారీగా ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించడం జరిగింది. ముసాయిదా ఓటర్ల జాబీటాపై క్లైమ్స్ మరియు అభ్యంతరములను అక్టోబర్ 27 నుండి డిసెంబర్ 9వ తేది వరకు స్వీకరించబడునని తెలిపారు. అలాగే నవంబర్ 4 మరియు 5వ తేదీలలో మరియు డిసెంబర్ 2 మరియు 3 వ తేదీలలో ప్రత్యేక క్యాంపుల ద్వారా క్లైమ్స్, అభ్యంతరములను స్వీకరించడం జరుగుతుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా సరిచూసుకొని వాటిపై అభ్యంతరాలు ఉంటే అట్టి సమాచారాన్ని సంబంధిత ఈఆర్ఓ లకు తెలియజేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కోరారు. ముసాయిదా ఓటర్ల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో వుంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు సదరు ముసాయిదా జాబితాలో తమ పేర్లను సరిచూసు కోవాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలకు సంబంధించిన సీడీ లను సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ అందించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలితా, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, గుంటూరు ఆర్డిఓ పి.శ్రీఖర్, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ఇంచార్జ్) శ్రీనివాస్, డీసీపి కోటయ్య, ఈఆర్‌ఓలు, ఏఈఆర్ ఓలు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ల సమస్యలపై దృష్టి సారించాం

(మొదటి పేజీ తరువాయి)

పనులకు సంబంధించి బిల్లుల ఆన్ లైన్ చేయడం, చెల్లింపుల్లో ఎదురయ్యే సమస్యలను ప్రతి శుక్రవారం జరిగే స్పెషల్ గ్రీవెన్స్‌లో తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు. కాంట్రాక్టర్లు అందించిన ఆర్జీలను, ఫిర్యాదులను ప్రత్యేకంగా నమోదు చేయాలని, వారి సమస్యలు పరిష్కారం అయ్యాక తెలియచేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు జరిగే సమయంలోనే ఆయా స్టేజీల ప్రకారం పనులను ఎంబుక్‌ను రికార్డ్ ఎమినిటి కార్యదర్శుల ద్వారా చేయించాలని ఏ.ఈ.లను ఆదేశించామన్నారు. బిల్లుల చెల్లింపులో కూడా జాప్యం లేకుండా అన్ని స్టేజిల్లో వేగంగా రికార్డ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎస్.ఈ.ని ఆదేశించారు. కాంట్రాక్టర్లు తాము చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు.

# గుంటూరులో చెరువుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

**మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడువెల్లడి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలోని చెరువుల సుందరీకరణ, అభివృద్దికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక మేరకు చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం గుంటూరు నగరంలోని 16వ డివిజన్ బుడంపాడు నందలి చెరువు అభివృద్ధి పనులను నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు నగరంలోని విలీన గ్రామల అభివృద్దిని నిర్లక్ష్యం చేశాయని, గుంటూరు నగరంలో వై.యస్.ఆర్.సి.పి పాలకవర్గం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు సుమారు 400కోట్ల రూపాయలకు పైగా నగరంలో మరియు విలీన గ్రామాలలో వివిధ అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నామన్నారు. నగరంలోని 16వ డివిజన్ బుడంపాడు నందలి గల 55 ఎకరాల చెరువును అమృత్ పథకం కింద నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సుమారు 4 కోట్ల రూపాయలతో ఆధునిక హంగులతో అభివృద్ధి చేస్తున్నామని తెలియ చేశారు. బుడంపాడు చెరువు నందు న్యూ బండ్ ఫార్మేషన్, వాకింగ్ ట్రాక్ నిర్మాణం, డీవీడింగ్ (పూడిక తీత)మరియు ఇతర సుందరీకరణ పనులు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారి స్ఫూర్తితో గుంటూరు నగరంలోని అన్ని డివిజన్లలో కుల,మత, పార్టీలక తీతంగా పారదర్శకంగా వివిధ అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని తెలియచేశారు. అంతేకాక బుడంపాడు లోని యస్.సి కాలనీ నందు 50 లక్షల రూపాయలతో కమ్యూనిటీ హాల్ నిర్మించుటకు తమ పాలకవర్గం ఆమోదం తెలిపిందని, సదరు పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించామన్నారు. బుడంపాడు నందు అభివృద్ధి పనులు నిర్వహిం చుటకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకున్న వివిధ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అభివృద్ధి పనుల నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి 16వ డివిజన్ ఇంచార్జి పెద్దింటి రామకోటి,నగర పాలక సంస్థ ఈ.ఈ కొండా రెడ్డి, డి.ఈ.ఈ కళ్యాణ్ రావు,గ్రామ పెద్దలు బోరుగడ్డ రజనీకాంత్, దాసరి వాసు, పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# రూ. 7.91 లక్షల విలువ గల బయో స్టిమ్ లెంట్స్ స్వాధీనం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు పరిధిలోని ఏటుకూరు రోడ్డు బొంతలపాడు డొంకలో అనుమతులు లేకుండా బయో ఉత్పత్తులు తయారుచేసి విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్నారు. ఈ మేరకు విజిలెన్స్ అధికారులకు శుక్రవారం వచ్చిన విశ్వసనీయ సమాచారంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ ఆదేశాలతో అధికారులు ఏటుకూరు రోడ్డులో దాడులు నిర్వహించి తనిఖీలు చేశారు., గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ ఎస్పీ కె.ఈశ్వర రావు పర్యవేక్షణలో విజిలెన్స్ అధికారులు స్థానిక వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులతో కలసి గుంటూరు మండలం ఏటుకూరు రోడ్డు బొంతలపాడు డొంక లోని ఒక గోడౌన్ లో బయో స్టిమ్ లెంట్స్ తయారు చేస్తున్న గుర్తించారు ఆ ప్రదేశంలో తనిఖీ చేయగా, కోటపాటి కోటేశ్వర రావు అనే వ్యక్తి బయో స్టిమ్ లెంట్స్ కెమికల్ పెస్టిసైడ్స్ తో కలిపి వ్యవసాయ శాఖ వారి జి 2 అనుమతులు లేకుండా అక్రమంగా వీటిని తయారు చేస్తున్నారురా మెటీరీయల్ తెచ్చి నకిలీ బయో స్టిమ్ లెంట్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు . తయారు చేయబడిన బయో స్టిమ్ లెంట్స్, 321 లీటర్ల విలువ రూ. 7.91 లక్షలు గల వాటిని స్వాధీనం చేసుకున్నారు. తయారీదారులపై, “6 ఏ” కేసును నమోదు చేయాలని స్థానిక వ్యవసాయ అధికారిని విజిలెన్స్ అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీహరి రావు, అగ్రికల్చరల్ ఆఫీసర్ కె.రమణకుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రామచంద్రయ్య, స్థానిక వ్యవసాయ అధికారి, విజిలెన్స్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు..

# జగనన్నకు చెబుదాం అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించారు. మండల పరిధిలోని ప్రజలు సామాజిక మౌలిక సౌకర్యాల కల్పన, అభివృద్దికి, వ్యక్తిగత సమస్యలకు సంబంధించి 45 అర్జీలను అందించగా, అర్జీలను పరిశీలించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని రైతులు చేబ్రోలు మండల పరిధిలో బకింగ్ హాం కెనాల్‌లో తూటికాడ, పూడిక వల్ల సాగునీరు సక్రమంగా ప్రవహించడం లేదని , కెనాల్ ను శుభ్రపరచాలని అర్జీ అందించారు. బకింగ్ హాం కెనాల్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సాగునీరు సక్రమంగా పొలాలకు అందేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ ఎస్. ఈ ని సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. పాతరెడ్డిపాలెంలో సీసీ రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అర్జీ అందించగా , అక్కడ సీసీ రోడ్లు, డ్రైన్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్దం చేసి అందించాలని పంచాయితీ రాజ్ ఎస్.ఈ కి సంయుక్త కలెక్టర్ సూచించారు. గొడవర్రు గ్రామంలో మంచినీటి చెరువులో పూడిక పెరిగిపోయిందని, శుభ్రం చేయాలని గ్రామస్తులు అర్జీ అందించగా, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు చెరువును పరిశీలించి శుభ్రం చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్దం చేయాలన్నారు. వడ్లమూడిలోని పేదలందరికీ ఇళ్ల పథకం లే అవుట్ 2 లో నివాసం వుంటున్న వారికి మంచినీటి అవసరాల కోసం సమీపంలో మంచినీటి స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు అర్జీ అందించగా , ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు అక్కడి భూములు పరిశీలించి మంచినీటి స్టోరేజ్ కు వున్న అవకాశాలపై నివేదిక ఇవ్వాలని సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా మండల పరిధిలోని పలువురు ప్రభుత్వ సేవలకు సంబంధించి సాంకేతిక కారణాలతో ఉత్పన్నమైన సమస్యలపై అర్జీలు అందించగా, సంబంధిత జిల్లా, మండల, సచివాలయ ఉద్యోగులు సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి అధికారులతో మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన అర్జీలను దరఖాస్తుదారులు సంతృప్తి చెందెలా మెరుగైన పరిష్కారం అందించేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, స్టెఫ్ సీఈఓ పల్లవి, పీడీ డీఆర్డీఏ హరిహర నాథ్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, పశు సంవర్ధక శాఖ జె.డి వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఎస్.ఈ ఉమామహేశ్వర రావు, సిపిఓ శేషశ్రీ, బీసీ కార్పొరేషన్ ఈడి దుర్గాబాయి, ఏపీ ఎంఐపీ పీడీ వజ్రశ్రీ, ఉద్యాన శాఖ ఏ.డి రవీంద్ర బాబు, డియం అండ్ హెచ్ఓ డా. శ్రావణ బాబు, పంచాయితీ రాజ ఎస్.ఇ బ్రహ్మయ్య, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా.జయరామకృష్ణ, తహశీల్దార్ గోపాలకృష్ణ , యంపీడీఓ బాబు రావు, సర్పంచ్ వినీత రాణి, జిల్లా అధికారులు, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

## ఆదివారం రచయిత్రి డాక్టర్ భవానీ ప్రచురణల ఆవిష్కరణ సభ



గుంటూరు కల్చరల్, మేజర్ న్యూస్: జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత్రి, సాహితీ భారతి, డాక్టర్ చిల్లర భవాని దేవి "సాహితీ స్వర్ణోత్సవ ప్రచురణల ఆవిష్కరణ సభ" ఆదివారం బృందావన్ గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన అన్నమయ్య గ్రంథాలయంలో జరుగుతుందని సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సోమేపల్లి వెంకటసుబ్బయ్య కార్యదర్శి ఎస్ఎం సుభాని లు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.డాక్టర్ వెలుఓలు నాగ రాజ్యలక్ష్మి సభాధ్యక్షతన 'చివరి వలస' కథా సంపుటి, 'మరోచరిత్ర' నవల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రులు గోటేటి లలితా శేఖర్, కుందుర్తి పద్మజలు పాల్గొంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా కీర్తిశేషులు కోటంరాజు సత్యనారాయణ శర్మ దంపతుల 'సాహితీ పురస్కారాన్ని' వారణాసి సూర్య కుమారికి అందజేస్తారని తెలిపారు. సాహిత్యాభిమానులు, రచయితలు పాల్గొని విజయవం.

## ఘనంగా తృతీయ వార్షికోత్సవం వేడుకలు



నూజెండ్ల మేజర్ న్యూస్ : మండలంలోని ముక్కెళ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న గ్రామదేవత పోలేరమ్మ తల్లి, అభయ ఆంజనేయ స్వామి భక్తుల పాలిట కోరిన కోరికలు తీర్చే పిలిచిన పలికే దైవం ప్రకృతి రమణీయమైన గుట్టలు, చెఱువులో నీరు, ప్రక్కకు పచ్చని పంట పొలాలు, ఇటువంటి ప్రశాంత వాతావరణంలో మనసంతా రంజింపజేస్తుంది.ఇచ్చటికి కుల, మత భేదములు లేకుండా ఎందరో భక్తులు పోలేరమ్మ తల్లిని అభయ ఆంజనేయ స్వామిని కొలుస్తున్నారు. గ్రామ సర్పంచ్ సింగంశెట్టి వెంకట బాల ప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి అభయ ఆంజనేయ స్వామి తృతీయ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు.ఉదయం సుప్రభాత సేవతో మెలుకొల్పి, అభిషేకాలు, అర్చనలు, హెూమాలు నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు మహిళలు అమ్మవారికి స్వామివారికి పొంగల్లు నైవేద్యం సమర్పించారు. స్వామి వారికి అభిషేకములు, అమ్మవారి కి కుంకుమర్చన జరిపించారు.గ్రామ పురోహితులు దేవులపల్లి విశ్వనాధశాస్త్రీ భక్తుల అందరికి తీర్ధ ప్రసాదములు ఇచ్చారు. అనంతరం పూర్ణాహుతి ప్రత్యేకంగా అలంకరించి మధ్యాహ్నం మహామంగళహారతి ఇచ్చి భక్తులకు దర్శనం కల్పించారు. ఈ పూజ కార్యక్రమానికి గ్రామస్తులు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ చంద్ర రామకృష్ణ, గ్రామ పెద్దలు,ప్రజలు అందరు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు చేయూత : కొంజేటి నాగ శ్రీను



వినుకొండ మేజర్ న్యూస్ : మండలంలోని అందుగుల కొత్తపాలెంగ్రామంలో బుధవారం రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి 4 పూరిళ్ళు పూర్తిగా దగ్ధం కాగా బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. సమాచారం తెలుసుకొని వినుకొండ జనసేన పార్టీ నాయకులు కొంజేటి నాగ శ్రీను సందర్శించి బాధితులకు అండగా నిలిచి ఇళ్లు కాలిపోయిన వారికి కుటుంబానికి 5000 చొప్పున, 4 కుటుంబాలకి 20,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించి మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాదిత కుటుంబాలకు ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని అన్నారు. బాధితులకు పక్కా ఇళ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం అధికార ప్రతినిధి పారెళ్ళ అభిమన్యు, శావల్యాపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్ కుమార్, నూజెండ్ల మండల ఉపాధ్యక్షులు రజి బాబు, టౌన్ అధ్యక్షుడు యూసఫ్ పటాన్, జన సైనికులు మోడుపోయిన శివకృష్ణ, కంచర్ల శివ, తుమ్మ అనిల్, తిరుమల, తిరుమల శెట్టి అనిల్,రమేష్, చిరంజీవి, రమేష్, నాగరాజు మరియు నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొండముదిలో అట్టహాసంగా జగనన్న ఆరోగ్య సురక్ష



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : రావు పొన్నూరు మండలం కొండమూది గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం అట్టహాసంగా నిర్వహించారు. నిరుపేదల పాలిట వరంగా జగనన్న ఆరోగ్య సురక్ష నిలిచింది. పొన్నూరు నియోజకవర్గంలో స్థానిక శాసన సభ్యులు కిలారి వెంకట రోశయ్య ఆధ్వర్యంలో ప్రజల విశేష స్పందనతో కొనసాగుతుంది. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్యాంపులలో ప్రైవేట్ ఆసుపత్రుల కంటే మెరుగైన వైద్యం అందిస్తున్నారు. అలానే అత్యంత ఖరీదైన మందులను కూడా ఉచితంగా పేద రోగులకు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా గత కొన్ని వారా లుగా కొనసాగుతున్న ఆరోగ్య శిబిరాలు, సురక్ష క్యాంపుల్లో ప్రజలకి ఉచితంగా పలు రకాల ఆరోగ్య పరీక్షలు చేస్తున్నారు. అలానే రోగులకు మంచి చికిత్స అందిస్తూ ఉచితముగా మందులను అందజేస్తున్నారు. మహెూన్నతమైన కార్యక్రమం నకు శ్రీకారం చుట్టిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అడుగడుగునా నీరాజనాలుపలుకుతున్న పొన్నూరు నియోజకవర్గ ప్రజానీకము ఈ కార్యక్రమంలో గ్రామ నాయ కులు కొండమూది శ్రీను, నవ కుమార్ ఎంపీడీ వో శ్రీనివాస్ జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూరల్ అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, వేణు, హెచ్ ఎస్ మేరీ పుష్ప .(కొండమూది ), మనవ పిహెచ్సి హుస్సేన్, షారోన్, పాలాగని రమేష్, ఇస్సాకు గ్రామ గృహ సారథులు, సచివాలయ సిబ్బంది,గ్రామ వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బీసీ సమావేశాన్ని జయప్రదం చేయండి : షేక్ మస్తాన్ వలి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : బిసి జనగణన జరగాలని కోరుతూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న నిరసన కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 29వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు గుంటూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగే బీసీ సమావేశాన్ని జయప్రదం చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి పిలుపునిచ్చారు. శుక్రవారం పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి జక్కా శ్రీనివాస్ నేతృత్వంలో నిర్వహించిన విలేకర్ల సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన షేక్ మస్తాన్ వలి, జిల్లా పార్టీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నేతృత్వంలో రాష్ట్ర ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో కెప్టెన్ అజయ్ సింగ్ యాదవ్ ,రఘువీరా రెడ్డి లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో పొన్నూరు పట్టాన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాడిశెట్టి సాంబశివ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు చలికొండ రవిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కూరపాటి సతీష్, చేబ్రోలు మండలాధ్యక్షులు మండలనేని కోట య్య, యువజన కాంగ్రెస్ నాయ ుకులు కాలేషా, ఫణి, రేవంత్ పాల్గొన్నారు.

# కాకాని శివాలయములో కానుకల హుండీలు లెక్కింపు



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో శుక్రవారము కానుకల హుండీలు సహాయకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి, శ్రీ భావన్నారాయణ స్వామి వారి దేవస్థానము పొన్నూరు వారి పర్యవేక్షణలో ధర్మకర్తలమండలి ఛైర్మన్ మరియు సభ్యుల సమక్షమున ఉదయం గం.9.00 నుండి హుండీలను తెరచి ఆలయ కళ్యాణ మండపము నందు లెక్కించుట జరిగినదని ఆలయ సహాయకమీష నరు యన్. శ్రీనివారెడ్డి తెలిపారు. గత సంవ త్సరము ఇదే కాలమునకు రూ.45,70 ,522/-లు ఆదాయ ము లభించగా ప్రస్తుతము రూ.60,70,363/- వచ్చినదని షుమారుగా రూ.15 లక్షలు ఆదాయ ము గత సంవత్సరము కంటే పెరిగినదని ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ యన్. శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారము ఉదయం 9.00 గంటలకు ప్రారంభమ్కెన హుండీల లెక్కింపు కార్యక్రమము సాయంత్రం గం.5.30 గంటల వరకు కొనసాగింది దేవస్థానమునకు గడిచిన 120 రోజుల హుండీ ఆదాయము రూ.60,70,363/-లు నగదు, బంగారము 17 గ్రాములు, వెండి 1.030 గ్రాములు, విదేశీ కరెన్సీ 12 అమెరికన్ డాలర్లు, నేపాల్ 15 రూపాయలు హుండీ ద్వారా ఆదాయం వచ్చినదని దేవస్థాన సహాయకమీషనరు యన్. శ్రీనివారెడ్డి, పాలకండలి ఛైర్మన్ శ్రీ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపినారు. హుండీ లెక్కింపు నందు పాలకమండలి సభ్యులు సుబ్బాయమ్మ కొమ్మూరి శివరత్నాలు, తోట రవీంద్ర, కారంకి శివనాగేశ్వరమ్మ, గంగవరపు మల్లేశ్వరరావు, గుమ్మళ్ళ వెంకటరావు, చీడిపూడి అరుణ, పాలడుగు వెంకటేశ్వరరావు, మందాళ జ్యోతి, కాట్రోతు పార్వతి, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, సేవాసమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పెదకాకాని పోలీసు వారు లెక్కింపు ప్రదేశము నందు బందోబస్తు పర్యవేక్షించినారు.

# నీటినిల్వలులేకుండాప్రత్యేక శ్రద్ధ వహించాలి : మురళీకృష్ణ



తెనాలి మేజర్ న్యూస్ : నీటి నిల్వలు లేకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా మలేరియా అధికారి తలాటంమురళీకృష్ణ సుబ్బరాయణం అన్నారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో భాగంగా తెనాలి చెంచుపేట ఆర్విఆర్ క్లబ్ వెనుక భాగమున పారిశుధ్య కార్యక్రమం నిర్వహించుచున్న ప్రాంతాన్ని పరిశీలించి దోమలపై నివారణ చర్యల గురించి అవగాహన కల్పించడం జరిగినది. దోమల వలన మలేరియా,ఫైలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా, మెదడువాపు వ్యాధులు వస్తాయని, వాటి వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అనంతరము బీసీ కాలనీలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించి పెరుగు మార్కెట్ ఉర్దూ స్కూల్లో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సందర్శించడం అయినది ఈ కార్యక్రమంలో ఏఎమ్ఓ సిహెచ్ ప్రభాకరరెడ్డి,సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్,వంగల పున్నారెడ్డి,దీపాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఉన్నా చోటే ఉన్నత వైద్యం : ఎంపీపీ కోమ్మినేని నారాయణమ్మ బుజ్జి

**-పులిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష**



గురజాల, మేజర్ న్యూస్ : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదలకు ఉన్న చోటే ఉన్నత వైద్య అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ కోమ్మినేని నారాయణమ్మ బుజ్జి అన్నారు. మండలంలోని పులిపాడు గ్రామంలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పేదలకు వైద్య సేవలను అందించారు. ఈ సందర్భంగా అయన జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 500 వైద్య పరీక్షలు నిర్వహించారు.

# 'జగనన్నకు చెబుదాం' కాల్స్ పట్ల అప్రమత్తం అవసరం: ఐజి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: జగనన్నకు చెబుదాం కార్యక్రమం సంబంధించి కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని గుంటూరు రేంజ్ ఐజి పాల రాజు సూచించారు. గుంటూరు జిల్లా పోలీస్ అధికారులతో కాన్ఫరెన్స్ హాలులో పెండింగ్ లో ఉన్న, నమోదైన కేసులపై రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ... గుంటూరు రేంజ్ పరిధిలో బైక్, కారు రేసింగ్ వంటి కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిషేదించామని అలా అని ఎవరైనా అలాంటి రేసింగ్ కార్యక్రమం నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకావాలని చెప్పారు. అదే విధంగా ముఖ్యంగా గ్రేవ్ పెండింగ్ కేసులలో దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాన్ గ్రేవ్ పెండింగ్ కేసులలో కూడా దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈరోజు జరిగిన రివ్యూ మీటింగ్ సమావేశంలో గ్రేవ్ లాంగ్ పెండింగ్ కేసులు, మరియు ఇప్పటి వరకు జిల్లాలో నమోదైన కేసులకు సంబంధించిన కేసు పూర్తి వివరాలను అడిగి తెలుసుకొని సదరు కేసులను సాధ్యం అయినంత వరకు త్వరగా దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఐ.జి పాల రాజు ఆదేశం చారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన జగనన్నకు చెపుదాం అనే ఫోన్ కాల్స్, మరియు ఫిర్యాదు పట్ల అప్రమత్తంగా ఉండాలని సదరు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లాలో కోర్టు తీర్పు ద్వారా శిక్షలు పడిన కేసులలో రౌడీ షిట్స్ ఒపెన్ చేయాలని, అంతే కాకుండా వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, రౌడీ షీటర్లను బైండోవర్ చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా రోడ్డు ప్రమాదాల కేసులు, ప్రాపర్టీ కేసులు, మిస్సింగ్ కేసులు, మొదలైన కేసులు అరికట్టే విధంగా ప్రతి అధికారి పని చేయాలని సూచించారు. ఇప్పటికే గుంటూరు జిల్లాలో చట్టా వ్యతిరేక కార్యకలా పాలకు పాల్పడు చున్న వారిని గుర్తించామని, ఎట్టి పరిస్థితుల్లో అలాంటి వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి వారిపై కేసులు నమోదు చేయాలని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాత్రి సమయంలో బీట్ తో పాటు పెట్రోలింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను స్టేషన్ పరిధిలో ఉన్న నైట్ డ్యూటీ చూస్తున్న అధికారులు, సిబ్బందికి బ్రీఫింగ్ చేసి పంపాలని తెలిపారు. గంజాయి సేవించే వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని, అదే విధంగా గంజాయి అక్రమ రవాణా, విక్రయాలను పూర్తిస్థాయిలో అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ సమస్యలను పరి ష్కరించేందుకు కృషి చేయాలని రోడ్డుకి అడ్డంగా తోపుడు బండ్లు మరియు ఇతర ఎదైనా ట్రాఫిక్ కు అంతరాయం కలిగించిన వారిపై పెట్టి కేసులు నమోదు చేసి వారిని కోర్టు ద్వారా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ, ఈస్ట్ డివిజన్ ఏ ఎస్పీ నాచికెట్ శెల్కే, క్రైమ్ అడిషనల్ ఎస్పి శ్రీనివాస రావు, గుంటూరు లా, ఆర్డర్ అదనపు ఎస్పీ కే శ్రీనివాసరావు, ఎ.ఆర్. అదనపు ఎస్పి కోటేశ్వరరావు, సౌత్ సబ్ పడివిజన్ డి.ఎస్.పి. మహబూబ్ బాషా, తూళ్లూరు డి.ఎస్. పి. పోతురాజు, మంగళగిరి డి ఎస్ పి రాంబాబు, వెస్ట్ డి ఎస్ పి ఉమామహేశ్వర రెడ్డి, తెనాలి డి ఎస్ పి జనార్ధన్ రావు, ట్రాఫిక్ డి ఎస్ పి బాల సుందర రావు, దిశా పోలీసు స్టేషన్ డి ఎస్ పి రామారావు, డి.సి.ఆర్.బి డి.ఎస్.పి .శ్రీనివాస్ రావు, యస్సీ, ఎస్టీసెల్ డి ఎస్ పి విజయ శేఖర్, ఎ.ఆర్. డి.ఎస్.పి. చంద్ర శేఖర్ రావు, సి సి యస్ డి ఎస్ పి ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ సి ఐ బాల సుబ్రమణ్యం, శ్రీనివాసరావు, ఆర్ఐ లు రాజారావు, రాఘవయ్య, ధామస్ రెడ్డి, కంట్రోల్ రూం సిఐ శివ ప్రసాద్, బెల్లం శ్రీనివాస్ రావు, వెంకన్న చౌదరి, డి సి ఆర్ బి సిఐ అనూరాధ, యస్ ఐ వెంకట కృష్ణ, జిల్లాలోని సి.ఐ. లు అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్.ఐ లు, యస్ పి సి సి శ్రీనివాస్ రావు, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# కే ఎల్ యు లో మరణ మృదంగం..!

తాడేపల్లి మేజర్ న్యూస్ : కే ఎల్ యూనివర్సిటీ లో మరో దారుణం చోటు చేసుకొంది.కే ఎల్ యూ క్యాంటీన్ లో పని చేసే యువతి (18) ఆత్మహత్య చేసుకొనడం సంచలనం కలిగించింది. సాక్షాత్తు ముఖ్యమంత్రి వైయస్ జగన్ నివసించే ప్రాంతం లోని అత్యంత ప్రతిష్టాత్మక యూనివర్సిటీగా చెప్పుకుంటున్న కేఎల్ యూని వర్సిటీలోనీ క్యాంటీన్ లో పనిచేస్తున్న ఒక 18 ఏళ్ల యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగిస్తోంది. గత 100 రోజులలో కేఎల్ యూనివర్సిటీలో చదువుతున్న ఆరుగురు విద్యార్థిని, విద్యార్థులు తమకు తామే మరణ శాసనం రాసుకున్నారు. యాజమాన్య ఒత్తిడి వలన ఏమోగానీ, లేక ఇతర కారణాల వలన అయితే గాని ఆరుగురు విద్యార్థిని విద్యార్థులు ఉరివేసుకొని కొందరు భయంకరంగా డాబాల పైనుండి గాని కిందకు దూకి తలలు పగిలి తీవ్ర రక్తస్రావమై చనిపోయా రు. తాజాగా యూనివర్సిటీ క్యాంటీన్ లో పనిచే స్తున్న యువతి ఆత్మహత్య చేసుకోవడం సంచలనం కలిగించింది.

**కేఎల్ యూ లో మరణ మృదంగం..!**

తాడేపల్లి మండల పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో గత కొన్ని రోజులుగా మరణ మృదంగం మోగుతోంది. వివిధ కారణాలతో ఆరుగురు వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. అది యూనివర్సిటీ నా లేక మరణ శాసనాలు రాసే విద్యాలయమా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. తమ కడుపు చీల్చుకుని పుట్టిన పిల్లలు విశ్వవిద్యాలయంలో విద్య నేర్చుకుని ఉన్నత విద్యావంతులు అవుతారని భావించిన తల్లిదండ్రులకు పిల్లల మరణ మృదంగం వారికి గర్భ శోకాన్ని మిగులుస్తోంది. తమ రక్తాన్ని చెమట చుక్కలు గా మార్చి పైసా పైసా కూడా పెట్టుకుని ఉన్నత విద్య కోసం యూనివర్సిటీకి పంపిస్తుంటే తమకు కనిపించని కానరాని లోకాలకు వెళ్లిపోయారని మృతి చెందిన విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

**గోప్యంగా ఉంచిన కే ఎల్ యూ యాజమాన్యం..?**

కాగా యూనివర్సిటీ క్యాంటీన్ లో పనిచేస్తున్న 18 ఏళ్ల యువతి గురువారం సాయంత్రం 6 గంటల నుండి కనిపించకుండా పోయింది. అనంతరం ఆ యువతి ఆరు నుండి ఏడు గంటల లోపు సమయంలో ఆత్మహత్య చేసుకుందని సమాచారం వస్తోంది. ఆ యువతి పేరు వివరాలు ఎక్కడ నుండి ఆమె ఇక్కడికి వచ్చింది అనే సమాచారాన్ని కేఎల్ యూనివర్సిటీ యాజమాన్యం చెప్పకుండా గోప్యం పాటిస్తోందని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆమె ఆత్మహత్య సమాచారం తెలుసుకున్న వెంటనే యాజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా మణిపాల్ హాస్పిటల్ కు తరలించారని అంటున్నారు.

**సీసీ టీవీ ఫుటేజ్ పరిశీలిస్తున్న పోలీసులు..**

కాగా సమాచారం తెలుసుకున్న తాడేపల్లి పోలీసులు యువతి ఆత్మహత్యకు గల కారణాలను అన్వేషిస్తున్నారు. దగ్గరలో ఉన్న సిసి ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.అయితే వివరాలు చెప్పడానికి తాడేపల్లి పోలీసు లు నిరాకరిస్తున్నారు. తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా 100 రోజులలో ఆరుగురు విద్యార్థులు విద్యార్థులు ఆత్మహత్యలు ఘటన మరువకముందే తాజాగా క్యాంటిన్లో పనిచేస్తున్న యువతి ఆత్మహత్య చేసుకోవటం యాజమాన్యాన్ని కలవరపరిచింది ఈ విషయము బయట ప్రపంచానికి తెలియకుండా విశ్వ ప్రయత్నం చేశారు. అయితే ఆత్మహత్య వార్త సామాజిక మాధ్యమాలలో వైరల్ అయ్యాయి. కెఎల్ యూనివర్సిటీలో కొనసాగుతున్న విద్యార్థినీ విద్యార్థుల ఆత్మహత్యల పరంపరపై పోలీసులు నిష్పక్ష పాతముగా దర్యాప్తు చేయాలని అలాగే వరస ఆత్మహత్యల ఘటనలపై హైకోర్టు ఉన్నత న్యాయస్థానం సుమోటోగా తీసుకొని దర్యాప్తు జరిపించాలని పలువురు కోరుతున్నారు. అసలు యూనివర్సిటీలో ఏమి జరుగుతున్నది. ఆత్మహత్యల ఘటనలపై నిజం సమాధి అవుతున్నదా ? అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# హత్య రాజకీయాలు చేయాలంటే భయపడే విధంగా చర్యలు తీసుకుంటాం -ఎంపీ లావు




గురజాల, మేజర్ న్యూస్ : హత్య రాజకీయాలు చేయాలంటే భయపడే విధంగా చర్యలు తీసుకుంటామని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాలు అన్నారు. ఇటీవల హత్యకు గురైన కూనిరెడ్డి కృష్ణారెడ్డి కుటుంబాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చే జంగమహేశ్వపురం గ్రామంలో ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని, ఈ హత్య వెనక ఎవరు ఉన్న ఊరుకునేది లేదని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకునే విధంగా ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి ఎవరైనా హత్యలకు పాల్పడాలంటే భయపడే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి, మండల కన్వీనర్ సిద్ధాడాపు గాంధీ, నగర పంచాయతీ చైర్మన్ పోలు పావణ్మయి వీరారెడ్డి, వైస్ చైర్ పర్సన్ లు షేక్ బడేజానీ, మన్నెం కన్యాకుమారి ప్రసాద్రావు, రైల్వే బోర్డు మెంబర్ కొమ్మినేని రవిశంకర్, సీనియర్ నాయకులు వీరంరెడ్డి అమరారెడ్డి, ఇష్టకామిరెడ్డి, మైనారిటీ నాయకులు నాగుల్ మేస్త్రి, గడిపూడి చెన్నయ్య, కుక్కమూడి అనిల్, కర్రా గిరిబాబు, షేక్ నాసర్ సైదా తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ గోరంట్ల మాధవ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

**- టిడిపి లీగల్ సెల్ డిమాండ్**



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సత్తెనపల్లి పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ కి వ్రాత పూర్వకంగా సత్తెనపల్లి టి. డి.పి లీగల్ సెల్ నాయకులు శుక్రవారం పిర్యాదు చేశారు. సత్తెనపల్లి టి. డి.పి లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి దివ్వెల శ్రీనివాసరావు అధ్వర్యంలో ఎమ్.పి గోరంట్ల మాధవ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వ్రాత పూర్వకంగా పిర్యాదు చేయటం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది, లీగల్ సెల్ మాజీ అధ్యక్షులు అనుమోలు జయరాం మాటాడుతూ... మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడుపై అనుచిత వ్యాఖ్యలు గోరంట్ల మాధవ్ చేసిన దానిపై కేసు నమోదు చేయటమే కాక, ఆయన వాఖ్యలు వెనుక దాగి ఉన్న కుట్ర కోణాన్ని వెలికి తీయాలని డిమాండ్ చేశారు. ఎంపీ వాఖ్యలు వెనుక దాగి ఉన్న పెద్దల హస్తం ఎవరిది అనేది కూడా విచారణ లో బయట పెట్టాలన్నారు. సత్తెనపల్లి బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, లీగల్ సెల్ సభ్యులు కొల్లా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ... గోరంట్ల మాధవ్ నీయొక్క అధినేత మెప్పు పొందాలి అంటే ఆయన కాళ్ళ మీద పడి పూజించు కొంటావో మరీ ఏమి చేస్తావో అది నీ ఇష్టం... కానీ చంద్రబాబు నాయుడు మీద కానీ మా పార్టీ వ్యక్తులు, నాయకుల మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. మరో లీగల్ సెల్ సభ్యులు షేక్ జానీ ఖాజావలి మాట్లాడుతూ... చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తి సామాన్య వ్యక్తి కాదని, ఒక బాధ్యతాయుతమైన పార్లమెంట్ సభ్యులు అయ్యి ఉండి ఆయనకు ఖచ్చితమైన సమాచారం ఉండబట్టే 2024 చంద్రబాబు నాయుడు చస్తారని చెప్పటం దారుణం అన్నారు. దీన్నిబట్టి ఎంత కుట్ర జరుగుతుందో తెలుస్తుందని, వెంటనే ఆ కుట్ర కోణాన్ని వెలికి తీయాలని,లేదా ఉద్దేశ్య పూర్వకంగా ఈ అనుచిత వ్యాఖ్యలు చేసినట్లయితే ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ సభ్యులు తవ్వా హరినాథ్, ఉల్లం మధు పాల్గొన్నారు.

# గోరంట్ల మాధవ్ వ్యాఖ్యలు అర్ధరహితం



తెనాలి, మేజర్ న్యూస్ : చంద్రబాబుకు జైల్లో ప్రాణహాని ఉందనేది ఎంపీ గోరంట్ల మాధవ్ వ్యాఖ్యల ద్వారా బహిర్గతమైందని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం నాయకులు ఆరోపించారు. శుక్రవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ బీసీ నేతలు విలేకరుల సమావేశం నిర్వహించి ఈ రోజున ఒక ఎంపీగా ఉండి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై చస్తాడు అనే వ్యాఖ్యలు చేయడానికి తప్పుబట్టి వెంటనే తనను ఎంపీ పదము నుండి అనర్హుడిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా పార్టీ అధికార ప్రతినిధి జున్నాదుల మహేష్ మాట్లాడుతూ జగన్ అంతరంగాన్ని ఎంపీ మాధవ్ బయటపెట్టాడని ఇంతవరకు ఆయనను ప్రజలు బట్టలు విప్పే ఎంపీ అనుకున్నారని ఇప్పుడు హంతకుడు కూడా అనుకుంటున్నారని దీనిపై ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఏం మాట్లాడతారని ప్రశ్నించారు. పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు ఫణిదపు దుర్గా మాట్లాడుతూ ఒక ఎంపీ హోదాలో ఉండి ముఖ్యమంత్రిగా సుదీర్ఘ అనుభవం కలిగిన పెద్దాయన చంద్రబాబుని చస్తాడు అనే మాటను ఉపయోగించడం అభ్యంతరకరమని గోరంట్ల మాధవ్ తెలుగుజాతికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీలందరూ ఏకమై తన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కనక రాంబాబు, సుధా మాధవి, రమ్య, భావన, వాణి, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, గుమ్మడి ప్రసాద్, మునిపల్లె %+ు% దుర్గాప్రసాద్, సత్యం, శివశంకర్, కటెవరం గిరి,యనమద్రి శివ,చంద్ర మోహన్,దొప్పలపూది శ్యామ్,కన్నయ్య, రాంచంద్,కుదరవల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బొర్రా పాదయాత్రకు ఆంక్షలు

**గుడిపుడి వద్ద యాత్రను అడ్డుకున్న పోలీసులు**



సత్తెనపల్లి,మేజర్ న్యూస్ : జనసేన నియోజక నాయకులు బొర్రా వెంకట అప్పారావు చేస్తున్న జనసేన-తెలుగుదేశం సంకీర్ణ ప్రభుత్వ సంకల్ప పాదయాత్రకు పోలీసులు అడుగ డుగునా ఆంక్షలు విధిస్తున్నారు. శుక్రవారం పెదమక్కెన నుండి బొర్రా అప్పారావు ఒంటరిగా పాదయాత్ర మొదలు పెట్టారు. గుడిపుడి వద్ద బొర్రాను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బొర్రా మాట్లాడుతూ ఒక్కడినే నడుచుకుంటూ వెళ్ళటానికి కూడా అనుమతి కావాలా? అంటూ బొర్రా పోలీసులను ప్రశ్నించారు. ఇది చాల దుర్మార్గమైన చర్యని విమర్శించారు.రాష్ట్రంలోని పలు సమస్యలపై పోరాడుతున్న విపక్షాలపై ప్రభుత్వ కక్ష సాధింపు తగదని మండిపడ్డారు.విపక్షాల పాదయాత్రలను అడ్డుకోడువటం హేయమైన చర్య అని అన్నారు.

## గుంటూరు డెమో రైలు అదనపు బోగీలు ఏర్పాటు చేయాలని వినతి



**-తక్షణమే స్పందించిన ఎంపీ లావు**

గురజాల, మేజర్ న్యూస్ : ప్రతిరోజు ఉదయాన్నే ఆరు గంటలకు మాచర్ల నుండి గుంటూరు వెళ్ళు డెమో రైలు గురజాలలో కనీసం నిలబడడానికి కూడా చోటు లేకపోవడం వలన గురజాల నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు దృష్టికి నాయకులు తీసుకోని వెళ్లగా వెంటనే స్పందించిన ఎంపీ గుంటూరు డిఆర్ఎం గారికి ఫోన్ చేసి వెంటనే రైల్వే సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి: ఇందుపల్లి రామారావు



మాచర్ల, మేజర్ న్యూస్: నవంబర్ 7 తేదీన హైదరాబాదులో జరిగే మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఎంఇఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఇందుపల్లి రామారావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ చేస్తున్న వర్గీకరణ పోరాటం చివరి దశకు చేరుకుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే వర్గీకరణ అంశానికి సంబంధించిన ఫైల్ ప్రధానమంత్రి టేబుల్ పై ఉన్నట్లు పలు జాతీయ ఆంగ్ల పత్రికల్లో వచ్చినట్లు గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో 30 సంవత్సరాలుగా నిరంతర పోరాటం చేస్తూ ఎస్సీ వర్గీకరణ కోసం తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో పోరాడుతూ చివర దశకు వచ్చినటువంటి ఈ సందర్భంలో నవంబర్ ఏడో తారీఖున చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఇందుపల్లి రామారావు మాదిగ ఉమ్మడి గుంటూరు జిల్లా మాదిగ సోదరులకు విజ్ఞప్తి చేశారు.నవంబర్ 7 వ తేదీన హైదరాబాదులో జరిగే విశ్వరూప మహాసభకు అక్టోబర్ 7 వ తేదీ నుండే తెలంగాణ రాష్ట్రంలోని అలంపూర్ నుంచి మంద క్రిష్ణ మాదిగ పాదయాత్ర చేపట్టినట్లు పేర్కొన్నారు.ఆయ న పాదయాత్రకు మద్దతుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని నియోజకవర్గాలలో ఎంఈఎఫ్ ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమీకృతంగా పాదయాత్ర నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జిల్లా కార్యదర్శి కొమ్ము కిషోర్, ఎంఆర్పిఎస్ నాయకులు మాచర్ల రూబేను, మాచర్ల దానియేలు, ఎంఈఎఫ్ దుర్గి మండల అధ్యక్షులు లక్ష్మణ్, చెరుకుపల్లి వందన కుమార్,బంక మార్కు,మాచర్ల కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా "జొన్నలగడ్డ"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: జై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) తరుపున సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేరు ఖరారు అయ్యింది. తొలివిడత 51 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో విజయ్ కుమార్ పేరు ను పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ ప్రకటించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్నాడు జిల్లా సత్తెనపల్లి కి చెందిన పాత్రికేయులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేరును పార్టీ అధినేత, మాజీ న్యాయమూర్తి, హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్ కుమార్, పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మెడికొండ జయకుమార్ లు విజయవాడ కేంద్ర కార్యాలయంలో ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం జొన్నలగడ్డ విజయ్ కుమార్ సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు... రాష్ట్ర వ్యాప్తంగా తొలివిడతగా 51 అసెంబ్లీ, ఆరు లోకసభ స్థానాల జాబితా విడుదల చేయగా అందులో సత్తెనపల్లి అసెంబ్లీ స్థానానికి తన పేరును ఖరారు చేశారన్నారు. ఎం.ఏ.ఎల్.ఎల్.బి. చదివిన నేను 2002 ఎం.ఎ.లో అర్థశాస్త్రం పూర్తి చేసి, సత్తెనపల్లి లో సీ ఎస్ జీ ఎల్ ఎం జూనియర్ కళాశాల్లో మూడేళ్లు జూనియర్ అధ్యాపకుడు గా, ప్రగతి డిగ్రీ కళాశాల్లో ఒక సంవత్సరం డిగ్రీ అధ్యాపకుడి గా పనిచేశానని వివరించారు. అనంతరం 2008 నుంచి ప్రముఖ పేపర్ లో పాత్రికేయునిగా 12 సంవత్సరాలు పనిచేసి గుంటూరు ఏ సీ లా కళాశాల్లో 2015 ఎల్.ఎల్. బి పూర్తి చేసి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పై బాధితుల తరుపున నిలబడటంతో పాటు వారికి నేను ఉన్నాను అంటూ తన న్యాయమూర్తి ఉద్యోగాన్ని సైతం వదిలేసి ప్రజల పక్షాన్న పోరాటం చేస్తున్న జడ శ్రావణ్ కుమార్ ఆలోచనలు నచ్చి నవంబర్ 5 న పార్టీలో చేరాను తెలిపారు.. తనపై నమ్మకంతో తొలుత నియోజకవర్గ కన్వీనర్ గా నియమించి అనంతరం పల్నాడు జిల్లా అధ్యక్షుడు గా ఇప్పుడు 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీచేసే అవకాశాన్ని కల్పించారని పేర్కొన్నారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా నిత్యం ప్రజలతో ఉంటూ జై భీమ్ భారత్ పార్టీ తరుపున గెలిచి అసెంబ్లీ లో అడుగుపెడతాని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు, నాయకులు, కార్యకర్తలు ఆయన్ని అభినందించారు.

## రాజ్యాంగ వ్యవస్థలను తన జేబు సంస్థలుగా మార్చుకున్న "జగన్"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజ్యాంగ వ్యవస్థలను తన జేబుసంస్థలుగా మార్చుకొని ప్రతిపక్ష పార్టీలపై కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటున్నారని మాజీమంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ ఆరోపించారు. శుక్రవారం తన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన సుదీర్ఘంగా మాట్లాడారు. చంద్రబాబు నాయుడు ను జైలుకు పంపించి, పార్టీని నిర్వీర్యం చేయాలని జగన్ చూస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. చంద్రబాబు నాయుడు ని అరెస్టు చేసి 50 రోజులకు పైగా అయినప్పటికీ ఆయనను జైలులో ఉంచి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కన్నా లక్ష్మీనారాయణ వాపోయారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉన్నప్పుడు ఆయన తల్లి, చెల్లి ప్రచారాలు నిర్వహించలేదా..? ఇప్పుడు భువనేశ్వరి చేస్తే తప్పేమిటి అని ఆయన ప్రశ్నించారు. నిజం గెలవాలి అనే పేరుతో భువనేశ్వరి చేపట్టిన కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంటే, మంత్రులు, శాసనసభ్యులు అవి చూసి ఓర్వలేక పిచ్చికుక్కలాగా వాగుతున్నారని విమర్శించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సుమారు రెండు లక్షల మందికి పైగా యువతీ- యువకులకు శిక్షణ ఇప్పి%శి%చగా, వారిలో 80వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. 2019 తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఎంత మందికి ఈ కార్పొరేషన్ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించారో చెప్పాలని ఆయన నిలదీశారు. స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఫైబర్ టెక్ సంస్థల రెండింటిని కూడా ఈ జగన్ ప్రభుత్వం పార్టీ ప్రచార కార్యక్రమాలకు వినియోగించుకుంటుందే తప్ప, ఏ యువతీ-యువకులకు ఉప యోగపడం లేదని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయలేని దద్దమ్మలు ప్రతిపక్ష నాయకులపై అక్రమంగా కేసులు బనాయించి, జైలులో పెట్టిం చటం దుర్మార్గం అన్నా రు. నీటిపా రుదల శాఖ మంత్రి కి, ఒక ఆరు తడి నీరు ఇవ్వడం చేతకాదని ఎద్దేవా చేశారు. దీనిపై రైతులు ఎక్కడపడితే అక్కడ నిలదీయడం తధ్యమని, ఇకనైనా మంత్రి రాంబాబు, తన పిచ్చి వాగుడు మానుకొని రెండు రోజుల్లో రైతులకు ఆరుతడి నీళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామస్వామి, జిల్లా అధికార ప్రతినిధి పూజల చిన వెంకట కోటయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ల అమరేశ్వర రావు, నాయకులు కంబాల వెంక టేశ్వరరావు, పగడాల శ్రీనివాస రావు, గద్దే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 29న అయినవోలు లో ఉచిత మెగా వైద్య శిబిరం



నూజెండ్ల మేజర్ న్యూస్: మండలంలోని ఐనవోలు గ్రామము నందు ఎలిమెంటరీ స్కూల్ దగ్గర ఉచిత మెగా మెడికల్ క్యాంప్ మరియు కంటి చూపు వైద్య పరీక్షా శిబిరం నిర్వహించబడుతుందని గ్రామ సర్పంచ్ తోక ఆంజనేయులు రామారావు శుక్రవారం వెల్లడించారు. ఈ వైద్య శిబిరములో ఈసీజీ, షుగరు, బిపి, చెవి, ముక్కు, గొంతు తదితర పరీక్షలు చేసి ఉచితంగా మందులు కూడా ఇవ్వబడు తుందని అన్నారు. అలానే కంటి పరీక్షలు చేసి కంటి శుక్లముల మరియు పొర ఆపరేషన్లు, ఫ్రీగా చేయబడునని అవసరమైన వారికి అతి తక్కువ ఖర్చుతో కళ్ళజోళ్ళు ఇవ్వబడును అని తెలిపారు. ఆధార్ కార్డు మరియు ఫోన్ నెంబర్ తీసుకొని రావాలని సూచించారు. కాటూరి మెడికల్ కాలేజీ హాస్పిటల్ మరియు నెక్స్ట్ జనరేషన్ సేవ్ ఆర్గనైజేషన్ ఎన్జీఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మరియు తోక రామారావు అధ్యక్షతన ఆదివారం రోజు అనగా 29వ తారీకు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఉచిత మెగా మెడికల్ క్యాంప్ మరియు కంటి చూపు వైద్య పరీక్షా శిబిరం నిర్వహించబడునని వెల్లడించారు.

## కంటి ఆసుపత్రిలో నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పిన్నెల్లి



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని డా.పి.యస్.ఆర్. ఆంజనేయులు, మీనాక్షి దేవి కంటి ఆసుపత్రి నందు నూతన భవనాన్ని నిర్మించారు. శుక్రవారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పల్నాడు జిల్లా అభివృద్ధి మండలి చైర్మన్, పల్నాడు జిల్లా వై.యస్.ఆర్.సి.పి అధ్యక్షులు, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన భవనాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు, మాజీ చైర్మన్లు తురక కిషోర్, బోయ రఘురామిరెడ్డి, వైస్ చైర్మన్ పోలూ రు నరసింహారావు, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమర్కొండారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మారుమామూల శ్రీనివాస శర్మ, శౌరెడ్డి గోపిరెడ్డి, పరుచూరి సీతారామాంజనేయులు, మీనాక్షి దేవి హాస్పిటల్ పాలకవర్గ సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ సంధించిన రామబాణం బి.సి.ల కులగణన : నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ : రాష్ట్ర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు రఘువీరారెడ్డి కాంగ్రెస్ పార్టీ అత్యున్నత విధాన నిర్ణాయక మండలి సభ్యులుగా నియమితులైన వెంటనే బి.సి.ల కులగణన చేపట్టాలని పార్టీ నిర్ణయించడం శుభ పరిణామ మని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం సాయంత్రం పార్టీ కార్యాలయం ఇందిరా భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని గుంటూరు జిల్లా బి.సి. సంఘాలు, కాంగ్రెస్ పార్టీ ఈ నెల 29వ తేదీ ఆదివారం గుంటూరు లో నిర్వహిస్తున్న రఘువీరారెడ్డి అభినం దన సభా కార్యక్రమం లో నియోజక వర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బి.సి సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపుని చ్చారు. త్వరలో జరగనున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీసుకున్న కులగణన నిర్ణయం పార్టీని విజయతీరాలకు చేర్చడంలో కీలక పాత్ర పోషించగలదనే ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పుటూరి అనిల్ కుమార్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం రాధాకృష్ణ, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు జాస్తి నాగాంజనేయులు, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మద్దుమాల ప్రసన్నాంజ నేయులు, పల్నాడు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంటూరి భవాని వెంకటేష్ , చిలకలూరిపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నపురెడ్డి ఈశ్వర్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి స్వప్న కుమార్, భారత జాతీయ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు షేక్ బాషా, ఎడ్లపాడు మండల కాంగ్రెస్ నాయకులు మర్రి భాస్కరరావు, మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు షేక్ ఖాజాబుడే తదితరులు పాల్గొన్నారు.

# స్టాన్ఫోర్డ్ యు ఐ ఎఫ్ ప్రోగ్రాం కు వివిఐటి విద్యార్థుల ఎంపిక



పెదకాకాని మేజర్ న్యూస్ : ప్రతిష్టాత్మక స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీకి చెందిన డిజైన్స్ స్కూల్ నిర్వహించు యూనివర్సిటీ ఇన్నోవేషన్ ఫెలోస్ ప్రోగ్రాంకు వివిఐటి కళాశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు 2023 కి గాను యు ఐ ఎఫ్ ప్రోగ్రాంకు కేవలం వి వి ఐ టి కళాశాల నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం విశేషం అని అన్నారు 2024 ఏప్రిల్ నెలలో నెదర్లాండ్ యూనివర్సిటీ ఆఫ్ ట్వంటీ నందు జరుగు అంతర్జాతీయ సదస్సు లో పాల్గొంటారని తెలిపారు స్టాన్ఫోర్డ్ యూనివర్సిటీ హస్సో ప్లానర్ ఇనిస్టూట్ ఆఫ్ డిజైన్ చే నిర్వహించే యుఐఎఫ్ కార్యక్రమం డిజైన్ థింకింగ్ తో విద్యార్థులలోని సృజనాత్మకతను నూతన ఆవిష్కరణలను రూపొందించే విధంగా ప్రోత్సహిస్తుందని అన్నారు కళాశాలకు చెందిన కోవూరి రిషిత, అభినవ్ అడ్డగట్ల, అభిరామ్ జొన్నలగడ్డ, చరిష్మా నేలకుర్తి, కృష్ణ సుమంత్ రెడ్డి పాలసాని స్టాన్ఫోర్డ్ సంస్థ నిర్వహించిన ఆరువారాల డిజైన్ థింకింగ్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబడటం ద్వారా ఎంపిక కాబడ్డారని వివరిం చారు 2017 నుండి కళాశాలలో ప్రారంభమైన యుఐఎఫ్ కార్యక్రమం ద్వారా ఎం పిక కాబడిన విద్యార్థులకు అంతర్జా తీయ స్థాయిలో గుర్తింపుతో పాటు సులువుగా సంక్లిష్ట సమస్యలను డిజైన్ థింకింగ్ ద్వారా పరిష్కరిం చగల నైపుణ్యం పెరుగుతుందని పేర్కొన్నారు అనంతరం ఎంపిక కాబడిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి జాయింట్ సెక్రటరీ మామిడిపల్లి శ్రీకృష్ణ యుఐఎఫ్ ఫ్యాకల్టీ ఛాంపియన్ పి ఆర్ కృష్ణ ప్రసాద్ డాక్టర్ సురేష్ బాబు అభినందించారు.

# రూ.600 కోట్ల వాటర్ గ్రిడ్ పనులు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



వినుకొండ మేజర్ న్యూస్ : పల్నాడు ప్రాంతంలో నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడి నివారణకు నాడు టిడిపి ప్రభుత్వం రూ.600 కోట్లతో ప్రవేశపెట్టిన వాటర్ గ్రిడ్ పథకాన్ని పూర్తి చేసి ఇంటింటికి నీటి కొళాయి ఇచ్చి తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు. బొల్లాపల్లి మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను తెలుసుకునేందుకు గురువారం గ్రామాలను ఆయన సందర్శించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోని గురజాల, మాచర్ల, వినుకొండ ప్రాంతాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు నాడు టిడిపి ప్రభుత్వం వాటర్ గ్రేడ్ ద్వారా ఇంటింటికి త్రాగునీటి కులాయి ఏర్పాటుకు 600 కోట్లు నిధులు కేటాయిస్తే నాలుగేళ్ల వైసిపి పాలనలో కనీసం 5% కూడా పనులు పూర్తి చేయకుండా ఈ ప్రాంత ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. శాశ్వత త్రాగు సాగునీటి సమస్య పరిష్కారానికి వరిగెపూ డిసెల ప్రాజెక్టు నిర్మాణానికి నాడు చంద్రబాబు నాయుడు 340 కోట్లు నిధులు కేటాయించి క్యాబినెట్ ఆమోదంతో నిధులు విడుదల చేసి ఫారెస్ట్ అనుమతులకు కేంద్రానికి సిఫార్సు చేయడం జరిగిందన్నారు. 2 నెలల్లో ఫారెస్ట్ అను మతులు పొంది, సంవత్సరంలో ప్రాజెక్టు పూర్తి చేయాల్సిన వైసిపి ప్రభుత్వం నాలుగేళ్ల నిర్లక్ష్యంగా వ్యవహరించి ఎన్నికలు వస్తుండడంతో మరల శంకుస్థాపన అంటూ ప్రజలను మోసం చేయడం దుర్మార్గమన్నారు. వరికపూడి శాల ప్రాజెక్టు నిర్మాణానికి శంకుస్థాపనలు ఆపి వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. భూగర్భ జలాలు అడుగంటి తీవ్రంగా త్రాగునీటి ఎద్దడితో అల్లాడిపోతున్న గ్రామాల ప్రజలకు వెంటనే ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు వరికపొడిసెల ప్రాజెక్టు నిర్మిస్తానని హామీ ఇచ్చిన సీఎం జగన్మోహన్ రెడ్డి 4 ఏళ్లు గడిచిన పనులు ప్రారంభించకుండా మోసం చేశాడని అన్నారు. బొల్లాపల్లి మండలానికి సీఎం ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించారని ప్రజలకు గుర్తు చేశారు. వరికెపూడిసెల నిర్మిస్తేనే మీకు తిరిగి మొహం చూపిస్తానని, ఇంటింటికి తిప్పితే నీళ్లు వచ్చే విధంగా కొళాయి వేయిస్తానని ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకున్న ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మండల ప్రజలను పూర్తిగా మోసం చేశాడని అన్నారు. ఇటువంటి వ్యక్తులు ప్రజలను మోసగించేందుకు తిరిగి మీ ముందుకు రాబోతున్నారని చొక్కా పట్టుకొని నిలదీయాలని జీవి ఆంజనేయులు సూచించారు. జనసేన, టిడిపి శ్రేణులు కలిసి పనిచేసి రాచక వైసిపి పాలనను ప్రజలకు తెలియజేసి రానున్న ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మండల పార్టీ అధ్యక్షులు నాయకులు జరపాల గోవిందు నాయక్ పార్టీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, బారెడ్డి వెంకటేశ్వర రెడ్డి, హనుమాన్ నాయక్, రంగయ్య, కేతావతు లక్ష్మానాయక్ గోపాల్ నాయక్, నాగేశ్వరరావు, నాయక్ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



# పాము కాటుకు గురైన వ్యక్తికి పరామర్శ

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: పత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి బూర్ల రామాంజనేయులు ఆదేశాల మేరకు చౌడవరం చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చిలివేరు లక్ష్మణరావును శుక్రవారం తెదేపా నాయకులు పరామర్శించారు. ఇటీవల ఆయన పాము కాటుకి గురైనారు. ఈ నేపథ్యంలో తెదేపా గుంటూరు జిల్లా అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జి బుర్రు లీల కృష్ణ, యూనిట్ ఇంచార్జి వై శ్రీరాములు, బూత్ ఇంచార్జి బ్రహ్మయ్య, పొపూరి దాసు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు : సీఐ



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే శాఖ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని కొత్త పేట సీఐ అన్వర్ భాష హెచ్చరించారు. స్టేషన్ పరిధిలో బహిరంగంగా మద్యం సేవిస్తున్న వారిని శుక్రవారం సాయంత్రం స్టేషన్ కు తీసుకువచ్చి కౌన్సిలింగ్ నిర్వహించారు. దీనివల్ల శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడుతుందని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ తరంగణి, సిబ్బంది పాల్గొన్నారు.

# పథకాలను అందరు సద్విన్యోగం చేసుకోవాలి





ఈపూరు మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని తమ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని ఇనిమేళ్ళ గ్రామంలో ఈపూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సహకారంతో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గోదామును పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల బహుళ ప్రయోజన సౌకర్య గోదాము ఇనిమెళ్ళ గ్రామ రైతులతోపాటు పరిసర గ్రామాల వారికి కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలతో పాటు సబ్సిడీపై ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందజేస్తున్నదనీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులకు రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న శనగ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, రైతులు పాల్గొన్నారుఈపూరు మేజర్ న్యూస్:-ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని తమ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని ఇనిమెళ్ళ గ్రామంలో ఈపూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సహకారంతో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన గోదామును పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల బహుళ ప్రయోజన సౌకర్య గోదాము ఇనిమెళ్ళ గ్రామ రైతులతోపాటు పరిసర గ్రామాల వారికి కూడా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలతో పాటు సబ్సిడీపై ఎరువులు, పురుగుమందులు, విత్తనాలు అందజేస్తున్నదనీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతులకు రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న శనగ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు పథకాలను అందరు సద్వినియోగం చేసుకోవాలి. అనంతరం రైతులకు రాయితీపై ప్రభుత్వం అందిస్తున్న శనగ విత్తనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు

## 5జీ ల్యాబ్ స్థాపనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఎంపిక




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీను భారత ప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ మినిస్ట్రీ విభాగం వారు నూతన ఆవిష్కరణలు, పరిశోధనలను మరింత విస్తృతం చేసేందుకు 5జీ ల్యాబ్ స్థాపనకు ఎంపిక చేసిందని భారత ప్రధాని నరేంద్ర మోది శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ఢిల్లీలో జరుగుతున్న ఇండియన్ మొబైల్ కాంగ్రెస్-2023 గ్లోబల్ డిజిటల్ ఇన్నోవేషన్ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్రమోది విజ్ఞాన్స్ యూనివర్సిటీతో పాటు దేశంలోని 100 యూనివర్సిటీల్లో 5జీ ల్యాబ్స్ స్థాపనకు కృషి చేస్తున్నట్లు ప్రకటించారని వెల్లడించారు. ఆన్‌లైన్ మోడ్‌లో జరిగన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో వీక్షించారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ రూరల్ అండ్ టెక్నాలజీ డైరక్టర్ రామక్రిష్ణ మాజేటి పర్యవేక్షించారు. ఇన్నోవేషన్‌లో భాగంగా విద్యార్థుల స్టార్టప్ కమ్యూనిటీస్‌ను మరింత అభివృద్ధి చేసి నేషన్ బిల్డింగ్ కోసం విజ్ఞాన్స్ యూనివర్సిటీను 5జీ ల్యాబ్ స్థాపనకు ఎంపిక చేసిందని ఆయన వెల్లడించారు. గ్లోబల్ డిజిటల్ గ్రామీణ ప్రాంతాలతో పాటు రిమోట్ ఏరియాలలో 5జీ టెక్నాలజీ వినియోగదారులను పెంచడంతో పాటు అకడమియా - ఇండస్ట్రీలను ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. స్టార్టప్ ఎకోసిస్టమ్‌ను మరింత అభివృద్ధి చేసి 6జీ టెక్నాలజీకై కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండలంలో కలెక్టర్ పర్యటన



ఈపూరు మేజర్ న్యూస్ :ప్రజా సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహించక జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా వచ్చిన అర్జీలను వాయిదాలు, ఆలస్యం చేయకుండా వెంటనే అధికారులు పరిష్కరించాలని నరసరావుపేట జిల్లా కలెక్టర్ శివశంకర్ లో తోటి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో ని వ్యవసాయ మార్కెట్ యార్డులో జగనన్నకు చెపుదాం స్పందన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా స్పందనలో వచ్చిన అర్జీలను అందించిన అర్జీ దారులను , అధికారులతో ముఖాముఖిగా మాట్లాడి సమస్య పరిష్కారానికి ఏమి చేయాలనేది అధికారులకు అక్కడికక్కడే సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం 20 అర్జీలు వచ్చాయని, ఎక్కువగా పంచాయతీ, రెవిన్యూ సమస్యలకు సంబంధించి అర్జీలు వచ్చినట్లు తెలిపారు. సమస్యల తక్కువ వస్తే అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నట్లనీ, సమస్యలు రాకుండా అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ఓర్పుతో ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న అర్జీలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా రానున్న ఎన్నికల నేపథ్యంలో బి ఎల్ వో లు ఓటర్ల జాబితా నిర్ధారణ చేసేటప్పుడు పారదర్శకంగాను, ఎవరి ఒత్తిళ్లకు లొంగకుండా ఆరోగ్యకరమైన ఓటర్ల జాబితా తయారు చేయాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, సాంఘిక సంక్షేమ హాస్టళ్లను, ఈపూరు గ్రామంలో నూతనంగా నిర్మితమయ్యే ప్రభుత్వ వైద్యశాల భవనాలను స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో శేషిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ వరలక్ష్మి , తాసిల్దార్ సుధాకర్ , ఎంపీడీవో రంగనాయకులు, అన్ని శాఖల ఉన్నతాధికారులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

## ఖబడ్ధార్ టీడీపీ గూండాల్లారా...మీరు తెగబడితే మేము తిరగబడతాం




గుంటూరు, మేజర్ న్యూస్ : వంగవీటి రంగాను వంచనతో పొట్టనబెట్టుకున్నారు.. ముద్రగడ పద్మనాభంను మానసికంగా హత్య చేశారు.. అన్ని రంగాలలో అవకాశం దొరికినప్పుడల్లా కాపు సామాజిక వర్గాన్ని అణగదొక్కుతూనే వచ్చారు.. అయినా ఇంతకాలం మౌనంగా భరించాం.. ఇప్పుడు మంత్రి అంబటి రాంబాబుపై దాడికి ప్రయత్నించారు.. గతంలో కూడా ఆయనపై దాడి చేశారు. ఇంకానా...!? ఇకపై చెల్లదు...!! మా సహనాన్ని చేతగానితనంగా భావించి పదే పదే కాపు సామాజిక వర్గానికి చెందిన వారిపై దాడులకు తెగబడితే తిరగబడాల్సి వస్తుంది.. తస్మాత్ జాగ్రత్త అని కాపు నాయకులు తెలుగుదేశం గూండాలని హెచ్చరించారు. ఖమ్మంలో మంత్రి అంబటి రాంబాబుపై తెలుగుదేశం పార్టీకి చెందిన గూండాలు దాడికి ప్రయత్నించడాన్ని ఖండిస్తూ ఆలిండియా కాపు అభ్యున్నతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాపులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలుగు తమ్ముళ్ళ గూండా గిరిపై కన్నెర్ర చేశారు. మంత్రి అంబటి రాంబాబుపై వారు దాడికి ప్రయత్నించడంపై ఆగ్రహంతో మండిపడ్డారు. ఖబడ్దార్ తెలుగుదేశం గూండాల్లారా... అని గొంతెత్తి నినదిస్తూ కథం తొక్కారు. కాపుల జోలికొస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. తాము తలచుకుంటే వారిని వీధుల్లో కూడా తిరగనివ్వమన్న వాస్తవాన్ని గుర్తెరిగి మసలుకోవాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఆలిండియా కాపు అభ్యున్నతి సంఘం జిల్లా అధ్యక్షుడు, గుంటూరు మిర్చియార్డు డైరెక్టర్ కొత్తపేట సతీష్ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకి మొదటి నుంచి కూడా కాపు సామాజిక వర్గం పట్ల చిన్నచూపేనని విమర్శించారు. ఏ రంగంలో కూడా కాపులు ఎదగకూడదన్న ఏకైక లక్ష్యంతోనే ఆ పార్టీ ఆరంభం నుంచి పనిచేస్తూ వస్తుందని ఆయన ఆరోపించారు. కాపుల రాజకీయ ఎదుగుదలను సహించలేకే ఆనాడు రాష్ట్రంలోనే ఒక బలమైన శక్తిగా ఎదుగుతున్న వంగవీటి మోహనరంగాను భౌతికంగా మట్టుబెట్టారనీ... కాపు నేత ముద్రగడ పద్మనాభంను అనేక రకాలుగా అవమానించి మానసికంగా హత్య చేశారనీ... మండిపడ్డారు. తాజాగా మంత్రి అంబటి రాంబాబుపై జరిగిన దాడి యత్నాన్ని అందులో భాగంగానే తాము పరిగణించాల్సి వస్తుందని కొత్తపేట సతీష్ హెచ్చరించారు. కార్పొరేటర్ గేదెల రమేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేసే రీతిలో జరిగే ఈ తరహా దాడులను ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని కోరారు. కార్పొరేటర్ ఇర్రి సాయి మాట్లాడుతూ, తెలుగుదేశం గూండాలు మరోమారు కాపు ప్రజాప్రతినిధులపై దాడులకు ప్రయత్నిస్తే తగిన గుణపాఠం నేర్పించాల్సి ఉంటుందన్నారు. కాపు నేత కాకి శ్రీను మాట్లాడుతూ, మా మౌనాన్ని చేతగానితనంగా భావిస్తే తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందన్నారు. మిర్చియార్డు మాజీ వైస్ చైర్మన్ ఎర్రబాబు మాట్లాడుతూ, అంబటి రాంబాబుతో సహా మరే ఇతర కాపు సోదరులపై ఈగ వాలినా మా ఆగ్రహ జ్వాల చవి చూడాల్సి వస్తుందన్నారు. నిరసన కార్యక్రమంలో మిర్చియార్డు డైరెక్టర్ కోట రాందాస్, కాపు నేతలు జగన్ కోటి, రాతంశెట్టి మన్నార్, నరాలశెట్టి అర్జున్, కారసాని వెంకట్, బ్రాడీపేట రవి నాయుడు, డి.జయ యూత్ ప్రతినిధులు, రేజేటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## తెనాలిలో బస్సు యాత్ర తుస్సుమంది

**జనాలు లేక కుర్చీలకు ప్రసంగాలు**

**పార్టీ కోసం కృషి చేసిన ప్రతిఒక్కరికి తగిన గుర్తింపు**

**మాజీమంత్రి,తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు**

**జూమ్ లో మాట్లాడిన మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**

తెనాలిటౌన్, మేజర్ న్యూస్ : మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాలతో శుక్రవారం స్థానిక ఎన్వీఆర్ కళ్యాణ మండపంలో తెనాలి తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి తెదేపా కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా మాజీమంత్రి, తెదేపా పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు,తెదేపా రాష్ట్ర పార్టీ అధికార ప్రతనిది పిల్లి మాణిక్యరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ తెనాలి నుండి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పోటీ చేసే విషయంలో ఎవరికి ఏ విధమైన అపోహలు, అనుమానాలు అవసరం లేదని పిరికిపంద, సైకో జగన్ ప్రభుత్వానికి పోయే రోజులు దగ్గర పడ్డాయని దానికి నిదర్శనం నిన్న తెనాలిలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర భహిరంగ సభే ఒక ఉదాహరణ అని పాపం జనాలు లేక కుర్చీలతో ప్రసంగించిన చరిత్ర స్థానిక ఎమ్మెల్యే, వైసీపీ మంత్రులకు దక్కుతుందని ఎద్దేవా చేశారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి కావడానికి , తెనాలిలో ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎమ్మెల్యేగా గెలవడానికి కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని, కష్ట పడిన ప్రతి ఒక్కరికీ పార్టీలో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. పిల్లి మాణిక్యరావు మాట్లాడుతూ చంద్రబాబు జైలులో ఉన్నా ఆయన లేని లోటు అనేది తెలియ నీయకుండ ప్రజలతో మమేకమైన భువనమ్మ, లోకేష్ నేతలకు కార్యకర్తలకు ధైర్యమని కొనియాడారు. సభకు పట్టణ పార్టీ అధ్యక్షత వహించగా ఖుద్దూస్,వంగా సాంబిరెడ్డి,వీరవల్లి మురళి, మంగమూరి హరిప్రసాద్, పెండేల వెంకట్రావు, రమ్య,కంచర్ల ఏడుకొండలు,మాదల కోటేశ్వరరావు, సూర్యదేవర వెంకట్రావు,తాడిబోయిన శ్రీనివాసు, మల్లవరపు విజయ్ లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో తెనాలి మండల పార్టీ అధ్యక్షుడు కేశన కోటేశ్వరరావు, కొల్లిపర మండల పార్టీ అధ్యక్షుడు చిన్న కోటిరెడ్డి,రావి తేజ, కనక రాంబాబు, పాలడుగు సురేంద్ర, కంచర్ల అమృత రాజు,దేవినేని రమాదేవి, కౌన్సిలర్లు పసుపులేటి త్రిమూర్తి బోయ పాటి అరుణ, దివి అనిత,కొర్రపాటి లక్ష్మీ,అన్నం



పిన్నారావు, తాడిబోయిన బ్రంహేశ్వరరావు, అడు సుమిల్లి వెంకటేశ్వర రావు,శాఖమూరి చిన్నా ,రావి చిన్ని, జొన్నాదుల మహేష్, నాసర్ తదితరులు పాల్గొన్నారు.

**జూమ్‌లో మాట్లాడిన ఆలపాటి**

శుక్రవారం జరిగిన తెదేపా సర్వసభ్య సమావేశానికి మాజీ మంత్రి ఆలపాటి రాజేం ద్రప్రసాద్ అమెరికాలో ఉండడంతో హాజరవ్వలేకపోయారు. జూమ్ కాల్ ద్వారా ఆయన మాట్లాడుతూ నేను అందుబాటులో లేకపోయినప్పటికీ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నందుకు సంతోషంగా ఉందన్నారు. చంద్రబాబు జైల్లో కాదు మీ అందరి గుండెల్లో ఉం డారన్నారు. చంద్రబాబు ముఖ్య మంత్రి అయ్యేంతవరకు కార్యకర్తలు ఇదే సూర్తిని కనపరచాలన్నారు. వైసీపీ ప్రభుత్వం పెట్టే అవాంత రాలను అధిగమిస్తూ ప్రతిరోజు రిలే నిరాహార దీక్షలు,బాబుతో నేను అంటూ గ్రామ వార్డులలో ప్రచారం చేయడం అభినందనీయమన్నారు.

## జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికలు



మాచర్ల టౌన్, మేజర్ న్యూస్ : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలకు సెలక్షన్స్ పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ప్రారంభమ య్యాయి. పోటీలలో పాఠ శాల ప్రిన్సిపల్ రాయల్ మేరీ ప్రారంభించారు. ఈ సెలక్షన్ పోటీలలో ఐదు మండలాల నుండి దాదాపు 260 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు, పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మీట్ కి ఎంపిక అవుతారని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కన్వీనర్ జాన్, సుభాష్, కర్తయ్య, కుమార్, ప్రతాప్, బాలకృష్ణ వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.